ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 05.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో అమలువుతున్న 'నెక్స్ట్-జెన్ జీఎస్టీ '- ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడానికి తోడ్పడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

2. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ సస్పెన్షన్ పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది.

3. విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రేపు 'ఫ్లీట్ సపోర్ట్ షిప్-1' నౌకను ప్రారంభిస్తారు.

4. కర్ణాటక, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

-------------------------------------------------------------------------------------

**PM- SITHARAMAN ARTICLE**

దేశంలో అమలువుతున్న 'నెక్స్ట్-జెన్ జీఎస్టీ '- ఆర్థిక కార్యకలాపాలను విస్తరించడానికి తోడ్పడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ఇది ప్రభుత్వ ఆదాయాన్ని బలోపేతం చేస్తుందని, వ్యాపారాలకు సరికొత్త అవకాశాలను సృష్టిస్తుందని తెలిపారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ రాసిన ఒక ప్రత్యేక వ్యాసాన్ని సోషల్ మీడియాలో పంచుకుంటూ ప్రధాన మంత్రి... ఈ నూతన తరం జీఎస్టీ పన్ను విధానాన్ని మరింత సరళంగా , స్పష్టంగా మార్చారని, ఇది వ్యాపార సంస్థలకు, సామాన్య కుటుంబాలకు ఎంతో అండగా నిలుస్తోందని అన్నారు. నెక్స్ట్-

జెన్ జీఎస్టీ అనేది పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించడం , దేశ ఆర్థిక వ్యవస్థకు మరింత వేగాన్ని అందించడం అనే రెండు ముఖ్యమైన లక్ష్యాలను విజయవంతంగా నెరవేరుస్తోందని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన వ్యాసంలో పేర్కొన్నా రు. ఈ సులభమైన, పారదర్శకమైన, పన్ను చెల్లింపుదారుల స్నేహపూర్వక విధానం వల్ల దేశంలోని అన్ని ప్రాంతాలకు చెందిన చిన్న , పెద్ద వ్యాపారాలు వేగంగా వృద్ధి చెందుతాయని ఆమె స్పష్టం చేశారు. అంతిమంగా, ప్రతి ఒక్కరు ఈ సంస్కరణల ద్వారా లబ్ధి పొందుతారు.

NSD

**REV. SC-ECI**

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ నిర్వహణలో ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకున్నారనే ఆరోపణలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల కమిషన్, ఇతర ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. ఇతర ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండానే ప్రధాన ఎన్నికల కమిషనర్ ఎస్ఐఆర్‌కు సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారని పిటిషనర్లు ఆరోపించారు. దీనిపై ప్రతివాదుల స్పందనను మొదట కోరతామని, చట్టబద్ధమైన నిబంధనలేవైనా ఉల్లంఘించబడ్డాయా లేదా అనే అంశాన్ని పరిశీలిస్తామని ధర్మాసనం తెలిపింది. కేవలం పత్రికా కథనాల ఆధారంగా ఏకపక్షంగా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. నిర్ణయాలు ఐక్యత లేదా మెజారిటీ లేకుండా తీసుకున్నారని రికార్డులు నిరూపిస్తే , ఆ నిర్ణయాలను పునఃపరిశీలించే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది.

NSD

**SANCHAR SATHI-CYBER WARRIOR**

కేంద్ర సమాచార మంత్రిత్వ శాఖ అభివృద్ధి చేసిన 'సంచార్ సాథీ ' పోర్టల్ మే 2023లో ప్రారంభమైనప్పటి నుండి ఇప్పటివరకు 30 కోట్లకు పైగా సందర్శనలను నమోదు చేసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. టెలికమ్యూనికేషన్స్ శాఖ రూపొందించిన ఈ పోర్టల్ ద్వారా పౌరులు తమ పేరు మీద ఎన్ని మొబైల్ కనెక్షన్లు ఉన్నాయో తెలుసుకోవచ్చు. అలాగే పోగొట్టుకున్న, లేదా దొంగిలించబడిన మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయడం , మొబైల్ హ్యాండ్‌సెట్ అసలైనదో కాదో తనిఖీ చేయడం , అనుమానాస్పద కాల్స్ , లేదా మెసేజ్‌లపై సులభంగా ఫిర్యాదు చేసే సదుపాయం ఇందులో ఉంది. ఇప్పటివరకు ఈ పోర్టల్ ద్వారా 14 లక్షలకు పైగా పోగొట్టుకున్న, లేదా దొంగిలించబడిన ఫోన్లను స్వాధీనం చేసుకున్నామని , తమ పేరిట ఉన్న మొబైల్ కనెక్షన్ల సమాచారం కోసం పౌరుల నుండి వచ్చిన 4 కోట్లకు పైగా అభ్యర్థనలను పరిష్కరించామని మంత్రిత్వ శాఖ వెల్లడించింది. అలాగే , 'ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్ ' ద్వారా సుమారు ఐదు వేల కోట్ల రూపాయలకు పైగా విలువైన సైబర్ మోసాల నష్టాన్ని నివారించగలిగామని సమాచార మంత్రిత్వ శాఖ తెలిపింది.

NSD

## SC-WOMEN SAFETY

ఢిల్లీ-ఎన్‌సీఆర్ ప్రాంతంలో మహిళల భద్రతను నిర్ధారించేందుకు మరింత బలమైన నివారణ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇటీవల చోటుచేసుకున్న ఘటనలపై స్వచ్ఛందంగా స్వీకరించిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ జె.బి. పార్డీవాలా, జస్టిస్ కె. వినోద్ చంద్రన్‌లతో కూడిన ధర్మాసనం... రాత్రి వేళల్లోనైనా లేదా రోడ్లు , మెట్రోల్లో ప్రయాణిస్తున్నప్పుడైనా ప్రతి మహిళా సురక్షితంగా భావించాలని పేర్కొంది. చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం , మహిళలు, పిల్లల భద్రతను మెరుగుపరచడానికి తీసుకోవాల్సిన చర్యలపై కోర్టు ప్రస్తుతం విచారణ జరుపుతోంది.

NSD

## RAJNATH

విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌లో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ రేపు 'ఫ్లీట్ సపోర్ట్ షిప్-1' నౌకను ప్రారంభిస్తారు. అలాగే '-FSS-5' నౌక నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తారు. దీనితో పాటు షిప్‌యార్డ్‌లో ఆధునీకరించిన స్లిప్‌వే-4, 300 టన్నుల సామర్థ్యం గల 'గోలియత్ క్రేన్'ను రక్షణ మంత్రి ప్రారంభిస్తారు. భారత నౌకాదళం కోసం నిర్మిస్తున్న ఐదు ఫ్లీట్ సపోర్ట్ షిప్‌లలో మొదటిదైన ఎఫ్ఎస్ఎస్- 1, స్టీల్ కటింగ్ ప్రారంభించిన కేవలం 18 నెలల్లోనే బంగాళాఖాతంలోకి ప్రవేశిస్తోంది. 43 వేల 500 టన్నుల బరువు కలిగిన ఈ నౌకలు... సముద్రంలో ఉండే యుద్ధ నౌకలకు అవసరమైన సరుకులు, ఇంధనాన్ని సమకూర్చడం ద్వారా భారత సముద్ర సరిహద్దు పరిధిలో నౌకాదళ సామర్థ్యాన్ని మరింత పెంచుతాయి.

NSD

**ANNUPRIYA-INDIA CHEM 2026**

ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలనే భారత లక్ష్య సాధనకు రసాయనాలు, పెట్రోకెమికల్స్ రంగానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర రసాయనాలు, ఎరువుల శాఖ సహాయ మంత్రి అనుప్రియా పటేల్ తెలిపారు. న్యూఢిల్లీలో 'ఇండియా కెమ్' 14వ ఎడిషన్‌ను ప్రారంభించిన సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అంతర్జాతీయ వాణిజ్య వ్యవహారాల్లో అంతరాయాలు ఏర్పడుతున్న తరుణంలో, ఈ రంగంలో స్వయంసమృద్ధి సాధించాల్సిన అవసరాన్ని ఆమె గుర్తుచేశారు. దేశీయ సామర్థ్యాలను పెంపొందించుకుంటూ ప్రపంచానికి విశ్వసనీయ భాగస్వామిగా నిలిచే శక్తి భారత్‌కు ఉందన్నారు. రసాయన పరిశ్రమల ఆవిష్కరణలు, పెట్టుబడులు, విస్తరణకు అనుకూలమైన వాతావరణాన్ని కల్పించాలని మంత్రి పిలుపునిచ్చారు.

NSD

**PRALHAD JOSHI-MENTAL HEALTH**

పాఠశాల విద్యార్థుల కోసం ఉద్దేశించిన 'జాతీయ మానసిక ఆరోగ్య , సంక్షేమ విధానం ' ముసాయిదాపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు విద్యాశాఖ ఉన్నతాధికారులతో సమీక్షించారు. పిల్లల సమగ్ర వికాసంలో మానసిక ఆరోగ్యం , క్షేమానికి ప్రాధాన్యతనిస్తూ... పాఠశాలల్లో సమగ్ర వాతావరణాన్ని పటిష్టం చేయడంపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రతి విద్యార్థి సురక్షితంగా , సాధికారతతో విద్యను అభ్యసించేలా చేయడమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగినట్లు మంత్రి సామాజిక మాధ్యమం ద్వారా తెలిపారు. భారతదేశ విద్యా వ్యవస్థలో మానసిక ఆరోగ్యం, సంక్షేమాన్ని అంతర్భాగం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రహ్లాద్ జోషి పేర్కొన్నారు.

NSD

**IMD WEATHER**

కర్ణాటక, కేరళ, మాహే, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. రాగల రెండు రోజుల్లో విదర్భ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుండి నైరుతి రుతుపవనాలు నిష్క్రమించడానికి పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని ఆ శాఖ తెలిపింది. ఉత్తరాఖండ్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ , లక్షద్వీప్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని కూడా పేర్కొంది. నాగాలాండ్ , మణిపూర్, మిజోరం, త్రిపురలలో కూడా ఇ లాంటి పరిస్థితులే ఉంటాయని అంచనా వేసింది.

NSD

## IND-WI FINED

చండీగఢ్‌లో శనివారం జరిగిన చివరి వన్డే మ్యాచ్‌లో స్లో ఓవర్ రేట్ నమోదైనందుకు భారత్ , వెస్టిండీస్ జట్లకు ఐసీసీ ( ICC) జరిమానా విధించింది. నిర్ణీత సమయానికి భారత్ నాలుగు ఓవర్లు, వెస్టిండీస్ రెండు ఓవర్లు వెనుకబడటంతో మ్యాచ్ ఫీజులో భారత్‌కు 20 శాతం ,

వెస్టిండీస్‌కు 10 శాతం చొప్పున జరిమానా విధించారు . ఇది ఇలా ఉండగా.. ఇరుజట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల టీ-20 సిరీస్ రేపటి నుండి ప్రారంభమవుతుంది.

NSD

**BHOPAL-YOUTH CONCLAVE**

మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోని లాల్ పరేడ్ మైదానంలో రేపు సీఎం యూత్ కాంక్లేవ్-2026 నిర్వహిస్తుంది. ఉన్నత విద్యా శాఖ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్ 20 వేల మందికి పైగా యువతతో ప్రత్యక్షంగా ముచ్చటిస్తారు. యువత ప్రతిభ, కొత్త ఆలోచనలు, నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం. ఈ సదస్సులో 17 ప్రభుత్వ శాఖలు, వివిధ సంస్థలు పాల్గొంటున్నాయి. ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి, పారిశ్రామికవేత్తగా ఎదుగుదల, నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు సంబంధించిన పూర్తి సమాచారం యువతకు లభిస్తుందని తెలిపారు.

NSD

-----------------------------------------------------------------------------

**GAURAV DP-I 05.10.2026**

**PM- SITHARAMAN ARTICLE**

Prime Minister Narendra Modi today said that Next-Gen GST is helping expand economic activity, strengthen revenues and create more opportunities for enterprises across the country. Sharing an article written by Finance Minister Nirmala Sitharaman, the Prime Minister highlighted that Next-Gen GST is making taxation simpler and more predictable while supporting businesses and households.

In her article, Ms Sitharaman underlined that Next-Gen GST is delivering on its twin objectives of relief for taxpayers and greater momentum for our economy. She further emphasized that a simpler, more predictable and taxpayer-friendly GST will enable enterprises of every size, across every region, to grow and contribute to the vision of a Viksit Bharat.

**<><><> VISHNU/1322 HRS**

**GAURAV DP- I 05.10.2026**

**REV. SC-ECI**

**The Supreme Court today declined to pass an interim order seeking suspension of Chief Election Commissioner Gyanesh Kumar over allegations of unilateral decision-making in the Election Commission during the Special**

**Intensive Revision of electoral rolls. A bench headed by Chief Justice Surya Kant issued notices to the Centre, the Election Commission and other respondents. The petitioners alleged that several SIR-related decisions were taken by the CEC without the concurrence of the other Election Commissioners. The bench said it would first seek responses from the respondents and examine whether any statutory provisions were violated. The court also observed that it cannot pass an ex-parte order solely on the basis of newspaper reports. It indicated that if the records establish that decisions were taken without the required unanimity or majority, those decisions could be reconsidered.**

**<><><>PUNEET/NET/1343 HRS**

**BISHAL EP-I 05.10.2026**

**SANCHAR SATHI-CYBER WARRIOR**

The Ministry of Communication today informed that its Sanchar Saathi portal has crossed 30 crore visits since its inception in May 2023. Developed by the Ministry's Department of Telecommunications, the portal enables users to report suspicious calls or messages with its user-friendly interface. The portal also enables users to know how many mobile connections are running in their name and subsequently block a lost or stolen handset. It also helps users to know whether the handset is genuine or not. The Ministry underlined that over 14 lakh lost and stolen handsets recovered and more than 4 crore citizen requests on knowing mobile connections in their name were resolved. It also noted that citizens who use Sanchar Saathi Portal to complain against fraudsters act like a Cyber Warrior. The Ministry said, suspected cyber-fraud losses of more than five thousand crore rupees were prevented through the Financial Fraud Risk Indicator.

**<><><>ABHINAV/ DIPENDRA/1517 HRS**

**GAURAV EP-I 05.10.2026**

**SC-WOMEN SAFETY (ONLY FOR PRADESHIK)**

The Supreme Court has stressed the need for stronger preventive measures to ensure the safety of women in Delhi-NCR. Hearing a suo motu case on recent incidents, a bench of Justices J.B. Pardiwala and K. Vinod Chandran said every woman should feel safe while travelling on roads or the Metro, including at night. The Court said preventing crime must be the priority and called for effective policing to deter anti-social elements from committing offences against women. It observed that crimes such as rape are unacceptable in any society. The Supreme Court had taken suo motu cognisance of reports of recent crimes against women and minor girls in Delhi-NCR, including incidents in Delhi and Greater Noida. The Court is examining measures to strengthen law enforcement and improve the safety of women and children. **<><><>PUNEET/PTI/1430 HRS**

**BISHAL EP-I 05.10.2026**

**RAJNATH- VIZAG**

Defence Minister Rajnath Singh will launch Fleet Support Ship-1 (FSS-1) ,and lay the keel of Fleet Support Ship-5 (FSS-5) at Hindustan Shipyard Limited, Vishakapatanam tomorrow. He will also inaugurate the upgraded Slipway-4 and 300-tonne Goliath Crane. Ministry of Defence said that the upgraded Slipway-4, with its extended length and enhanced load-bearing capability, supported by the 300-tonne Goliath Crane will enable the shipyard to build and launch vessels of up to 45 thousand Deadweight Tonnage, significantly expanding its capacity to undertake large and complex platforms. It said that FSS-1, the first of five Fleet Support Ships being built for the Indian Navy, will enter the waters of the Bay of Bengal just 18 months after steel cutting. These 43,500-tonne vessels will replenish warships at sea, extending the Navy's endurance and reach across the Indian Ocean Region. The keel laying of FSS-5 will mark the programme's steady march towards series production.

**SHIVANG/AMAN/ 1647 HRS**

**05.10.2026**

**ANNUPRIYA-INDIA CHEM 2026**

Minister of State for Chemicals and Fertilizers Anupriya Patel today said that the government is prioritizing the chemicals and petrochemical sector to fulfill the larger national goal of becoming the third largest economy in the world. The Minister said this while launching the 14th edition of the India Chem with the theme "Advantage Bharat: An Emerging Global Chemicals Hub" in New Delhi. Ms Patel highlighted the importance of self-reliance in the sector, amid global trade and supply chains disruption. She said that India has the potential to enhance domestic capabilities and can emerge as a reliable partner for the rest of the world. She also stressed on advancing manufacturing in the chemicals and petrochemical sector. The Minister also called to create an environment in which the chemicals and the petrochemical industry can innovate, invest, and expand. Highlighting the theme, Ms Patel said that India has to grow like a chemical hub for the world.

**<><><>RISHU/DIPENDRA/1631 HRS**

**BISHAL EP-I**
**05.10.2026**

**PRALHAD JOSHI-MENTAL HEALTH**

Union Education Minister Pralhad Joshi today deliberated on the draft of National Mental Health and Well-Being Policy for Schools with officials of the Ministry of Education. Discussions focused on strengthening a supportive and inclusive school environment that places mental health and emotional well-being at the centre of a child's overall development.

In a social media post, the Minister said that the meeting was held with the

objective that every student feels safe, supported and empowered to learn and grow. Mr Joshi said that the Government remains committed to making mental health and well-being an integral part of India's education ecosystem.

**SHUKLA MP-I 05.10.2026**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Karnataka, Kerala, Mahe, Tamil Nadu, Puducherry and Karaikal today. IMD said that conditions are likely to become favourable for further withdrawal of southwest monsoon from most parts of Marathwada and Vidarbha, and some more parts of Maharashtra and Chhattisgarh during the next two days. The Weather Agency predicted thunderstorms accompanied by lightning and gusty winds over Uttarakhand, Telangana, Sub Himalayan West Bengal and Lakshadweep for the day. Similar weather conditions are also expected over Nagaland, Manipur, Mizoram and Tripura today. Meanwhile strong surface winds are expected over Andhra Pradesh till tomorrow.

**SAMARTH/0636**

**GAURAV::SUSHMA DP-I 05.10.2026**
**BHOPAL-YOUTH CONCLAVE**

In Madhya Pradesh, CM Youth Conclave-2026 will be held at Lal Parade Ground in Bhopal on October 6. The conclave is being organised by the Higher Education Department. Chief Minister Dr. Mohan Yadav will interact directly with more than 20,000 young people at the event. The main focus of the programme will be on promoting the talent, new ideas, skills and employment opportunities of young people. Seventeen government departments and various organisations will take part in the conclave. Young people will get information about employment, skill development, self-employment, entrepreneurship, innovation and research. More than 80 exhibition stalls will also showcase activities and new projects by universities, government departments and startups. Special focus will be given to emerging technologies such as AI, robotics, drones, semiconductors, renewable energy and electric vehicles.
**Abhinav Goel/Bhopal/MAIL/0937**

**EP-II**

**05.10.2026**
**IND-WI FINED**

India and West Indies have been fined for maintaining slow over-rates during the third and final ODI Cricket of their series in New Chandigarh on Saturday. India were fined 20 per cent of their match fee, while West Indies were fined 10 per cent after being found to be four and two overs short of their required over-rates. The two teams will now shift their focus to the five-match T20 International series, which gets underway tomorrow.

**<><> PARAS/ANI/1632**